# విదేశీ చందా వివరాలు

The Indian Postal Dept revised Foreign Postal Rates from 1st Sept 2008. The increase is very... very....very... high.... three folds. The concessional rates for Registered News Papers has been discontinued. As per new rates the Surface Mail charges itself will be more than the present Air Mail charges for Rachana mailing Abroad. Earlier when the rates were revised during 1999 we have absorbed the increase. But now we are compelled to revise the Abroad Subscription rates. Details are being worked out and details will be announced in the next issue. Trust all our Abroad Subscribers will take the matter in its correct perspective and cooperate, in future also.

- Editor and Publisher

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 3. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 4. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 5. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 6. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 7. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 11. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 13. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 16. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 18. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 20. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 26. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 32. | రమణీయం | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 33. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | బంధం | ఆర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 44. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 45. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 46. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 47. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 48. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 49. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 50. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 51. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్

1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్-500044

సంపుటి : 8
సంచిక : 8
నవంబరు : 2008

రచన ఇంటింటిపత్రిక

192

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : అన్నమయ్య పదలహరి     చిత్రకారుడు : బాలి

చిరునామా:1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500 044. ఫోన్: (ఆ) : 2707 1500 (ఇ) : 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

రాధ పడిన బాధ - యద్ధనపూడి సులోచనారాణి 18
ప్రకృతి - జయంతి పాపారావు 23
ఒక్కడు చాలు - ఆకునూరి మురళీకృష్ణ 28
కఠో(ర)పనిషత్తు - పెద్దాడ వెంకటేశ్వర్లు 32
రాబందు - వియోగి 36
బూర్గు సెట్టు - నల్ల భూమయ్య 44
కథాపీఠం కథ :: పెళ్ళంటే.... - ఎన్. అనూరాధ 61
అనువాద కథ :: సముద్రం 72
- కన్నడ : జయంత్ కాయ్కిణి
తెలుగు : కల్యాణి
కథాపీఠం కథ :: పుడమి పులకించింది
- గోగినేని మణి 79
అనగనగా ఒక మంచి కథ :: అరుణరాగం
- ఉమాపతి పద్మనాభశర్మ 87
అడ్డా - కొలనుపాక మురళీధరరావు 92

## ప్రత్యేక రచనలు

చిత్రాలు నాడు, నేడు
- బి. ఎన్. రెడ్డి 70

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ :: నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
సాహితీ వైద్యం - వసుంధర 48

## సీరియల్ రచనలు

మెలికల మరులు - ఎలక్ట్రాన్ 12
రాణీగారి కథలు - సలీం 57
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు



## ముఖచిత్రం : అన్నమయ్య పదలహరి

ఊరకే నన్ను రేచక వుండనియ్యర
కోరికల్లా రసుల్లైతే గోటనుగోట్లు
...మనసెట్లుందునోయంటూ మాటనే నడిపితిగాని
పెనగి పెదవుల్లైతే బెంచుపడనే...




**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా

**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041

***సంపాదకుడు***

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***


**మీకెవరి మీదైనా కచ్చ ఉంటే హైదరాబాద్‌లో ఓ పది యిళ్ళ నెంబర్లు ఇచ్చి వాటిని కనుక్కోమనండి - అంతే! అంతకు మించిన శిక్ష మరొకటి ఉండదు. మాకెవరి మీదా కచ్చ లేదు. అందుకే మరోసారి మా కార్యాలయానికి త్రోవ చూపిస్తున్నాం.....**




**192**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



ఆగస్టు 2008 'రచన' చూసి పేజీలు ఒక్కసారి అన్నీ చూస్తూనే ఈ ఉత్తరం రాస్తున్నాను. ఇంత మంచి పత్రిక మాకు అందిస్తున్నందుకు మిమ్మల్ని, సాహితీవైద్యం శీర్షిక నిర్వహిస్తూ పత్రికను అలంకరిస్తున్న 'వసుంధర' గార్లకు నా మన:పూర్వక అభినందనలు.

ఒక వ్యక్తి ఒక జీవితంలో ఒక్క విషయంలో మాత్రమే పరిపూర్ణ పాండిత్యం సాధించగలడని అనుకునేదాన్ని. కాని మీరు, వసుంధరగారు స్పృశించని విషయం లేదు.

ఒక డాక్టరుకుగాని, ఒక యింజనీరుకుగాని, ఒక లాయరు లేదా టీచరుకుగాని వారి వారి సబ్జెక్టులతో మాత్రమే స్పెషలైజేషన్ చేసే అవకాశము, తీరుబడి ఉంటాయి. కాని రచయితలకు అన్ని రంగాల గురించి తెలుసుకోవడం, తెలుసుకున్నవి పాఠకుల మనస్సులను ఆకట్టుకునేటట్లుగా రాయగలగడం సహజంగా చెయ్యవలసిన స్పెషలైజేషన్ అని అర్థమయింది. అందుచేత రచయితలు అన్ని విషయాలలోను పిహెచ్.డి.లే.!

వసుంధరగారు నిర్వహించే ప్రతి శీర్షిక కూడా ఒక ఆణిముత్యం. ముఖ్యంగా 'కథాపీఠం' శీర్షికలో ఆమె (వారు) వ్రాసిన 'అన్నీ ఉన్న ఆకు అణగిమణిగి ఉండడానికి ఉన్నవన్నీ దాన్ని అణచి ఉంచడమే కారణం. మన ప్రజాస్వామ్యంలో సామాన్య పౌరుడు అన్నీ ఉన్న ఆకు' అన్న వాక్యం చాలా అద్భుతమైన, చాలా నూతనమైన పద్ధతిలో చిన్న వాక్యంలో యిమిడ్చిన గొప్ప సత్యం.

'రచన'లోని ప్రతి కథ,ప్రతి శీర్షిక ఎంతో బాగుంటాయో! రాయడానికి భాష చాలదు.

*– వల్లూరి సావిత్రీదేవి (హైదరాబాద్)*

సెప్టెంబరు 2008లో వెలువడిన కథాపీఠం కథ 'అముక్త మాల్యద' కథలో ప్రతి పాత్ర నన్ను ఏవో జ్ఞాపకాల పరంపరలోకి నెట్టివేశాయి. ఇంత చక్కని కథను ఎంపిక చేసి మా అందరి మన్నలను పొందిన రచయితకు మరియు 'రచన'కు వేల వేలు కృతజ్ఞతలు.

*– కె. పద్మ (విజయనగరం)*

సెప్టెంబరు నెల సంచికలోని శారదగారి కథ "సృష్టిలో తీయనిది" – ఎవరికైనా ఆపద, కష్టాలు, అవసరం ఏర్పడినప్పుడు సహాయపడటం స్నేహ ధర్మం అనిపించుకుంటుంది. మొదట్లో కౌముది సహాయ సహకారాలు పొందిన శ్రీలత ఆమెను అభిమానించసాగింది. ఆ తరువాత సునాద వచ్చిన తరువాత దుర్గాపూజ కార్యక్రమం రోజున ప్రోగ్రాంకి కౌముది రాలేకపోవడానికి ఆమె చెప్పిన సాకు ఆమె సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం. తను చేసిన సహాయానికి గుర్తింపు రావడానికి, ఇతరులకి కష్టాలు రావాలని అనుకోవడం చాలా నీచమైన ఆలోచన. కౌముది, శ్రీలత అమ్మ ఈ కోవకు చెందిన వారే. సునాదకు వచ్చిన గుర్తింపు చూచి కౌముది ఈర్ష్య చెంది శ్రీలత, సునాదలతో కలవకపోవడం ఆమె మనస్తత్వానికి నిదర్శనం. అదే కౌముది, ఆ తరువాత సునాదకు కష్టం కలిగితే కల్పించుకొని సహాయం చేసింది. అదే కౌముదికి కష్టం కలిగినప్పుడు వేరే వాళ్ల సహాయం చెయ్యబోతే నిరాకరించడం ఆమెలోని సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం. అందువలన కథ చివరలో శ్రీలత "కౌముది నాకు స్నేహితురాలు కానందుకు మొదటిసారి సంతోషించాను" అన్న ముగింపు కథకి బాగా సరిపోయింది. ఇంత మంచి కథ రాసిన రచయిత్రి 'శారద'గారికి, ప్రచురించిన మీకు ధన్యవాదాలు.

*– కె.వి. ప్రసాద్ (ఢిల్లీ)*

ఏదైనా విషయాన్ని నొక్కి చెప్పాలనుకుంటే మామూలు'ట'కి బదులు ఒత్తు 'ఠ' తగిలించడం మనకు పరిపాటి (ఉదా: 'గ....ఠ్ఠిగా కొట్టండి' వగైరా....) కాని ఎంత నొక్కి చెప్పాలనుకున్నా 'సృష్ఠి'లో తీయనిది అని అనం. 'సృష్టిలో తీయనిది' అనే అనాలి!

అలాగే 'విద్య నిగూఢంబగు విత్తము' అని మనం అనవచ్చు. తప్పులేదు. కాని ఓ మహాకవి అలా అన్నాడని చెప్పడం తప్పు. "విద్య నిగూఢ గుప్తమగు ఇత్తము..." అన్నాడు కవి (ఏనుగు లక్ష్మణ కవి). సెప్టెంబరు సంచికలోని రెండు కథలలో దొర్లిన ఈ పొరపాట్లు చిన్నవే కాని భోజనం చేస్తున్నప్పుడు పంటి కింద రాయి వస్తే కలిగే ఇబ్బందిలా అనిపించింది కథలు చూడగానే.

*– ఎమ్మెస్వీ గంగరాజు (బరంపురం)*

నేను చాలా సంవత్సరాల నుండి 'రచన' పోస్టు ద్వారా తెప్పించుకొని చదువుతున్నాను. 'రచన' నా అభిమానపత్రిక 'రచన' రాగానే నేను ముందుగా చూసేది పజిలింగ్ పజిల్. తరువాత వసుంధర గారి 'సాహితీవైద్యం' – తరువాత కథలు.

ప్రస్తుతం డా. ఎన్. సురేంద్రగారు ఇచ్చే పజిల్ బాగుంది. కానీ పజిల్ ఇంకా సాహిత్యపరంగా వుండి తెలుగు నిఘంటువులు తిరగవేయుటకు వీలుగా ఉండి ఉంటే ఇంకా సంతోషం కలుగుతుంది.

వసుంధర (శ్రీ జొన్నలగడ్డ రాజగోపాలరావు గారు వారి శ్రీమతి రామలక్ష్మి)గార్లు నాకు గురుతుల్యులు. మేము భువనేశ్వరంలో వున్నప్పుడు వారిరువురు నా కవితలను చదివి సవరణ చేసి, సూచనలిచ్చి నన్నెంతో ప్రోత్సహించారు. వారిని నేను తలవని రోజు లేదు. వారి సాహితీవైద్యం నన్నెంతగానో ఆకట్టుకొంటుంది. అలాగే కవితలకు వైద్యము జరిగితే చాలా ఆనందం కలుగుతుంది.

'రచన'లో కథలు చాలా బాగుంటున్నాయి. చాల కథలను చదవగానే వాటిపై విశ్లేషణ నాకు తోచిన విధంగా రాయాలనిపిస్తుంటుంది. కొన్ని కారణాల వలన రాయలేకపోతున్నాను. జూన్ నెలలో ప్రచురితమైన మోదుకూరి జతీంద్రశర్మ కథ నన్ను అమితంగా ఆకర్షించింది. ఒక రచయిత (పురుషుడు) ఇటువంటి కథ రాయడం నిజంగా చాలా సంతోషించవలసిన విషయం. 'నన్ను మన్నిస్తావు కదూ' పురుషాహంకారాన్ని విడిచి ఘోషించిన, అర్థించిన క్షమాభిక్ష నిజంగా ఆలోచించవలసిన విషయము.

ఇదే కాదు ఇంకెన్నో కథలు, శీర్షికలు హృదయాన్ని స్పందింపచేస్తున్నాయి. మస్తిష్కాన్ని ఆలోచింపచేస్తున్నాయి. ఇటువంటి పత్రికను నిర్వహిస్తున్న మీ అందరకూ నా జోహార్లు.

*– న్యాయపతి వెంకట మణి (విశాఖ)*

❖

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. అక్టోబర్, 2008 'రచన'లో ప్రచురింపబడిన –* **ఉప్పెనకు వంతెన లేని! : ఆత్మకూరు భారతి; డావించీ కోడ్! : బి.శశి** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* – సంపాదకుడు

# రచయిత్రి మలి కథ

# రాధ పడిన బాధ

## యద్దనపూడి సులోచనారాణి

"అబ్బా! రాధా! ఒక్కసారి వచ్చి వెళ్ళవే తల్లీ. నీకు నీ పెద్దలకి వేయి నమస్కారాలు పెట్టాను. వూరికేనే వుంటావుగా. ఆ మాయ దారి పుస్తకం తర్వాత చదువుకో గూడదూ?"

వంటింట్లోంచి బామ్మ పుట్టుపూర్వోత్తరాలెత్తటంతో చదువుతున్న పత్రిక డ్రాయరు మీదకు గిరాటు కొట్టి విసవిసా రాధ వంటింట్లోకి వెళ్లింది.

"కాస్త ఆ నాలుగు అరటి కాయలూ తరిగిపెట్టు. పోపు మాడిపోతుంది" అంది బామ్మ.

'అంత ముందరగా యెందుకు వేసుకోవాలి?' – నాలిక చివరదాక వచ్చిన ప్రశ్నను రాధ బలవంతాన తిప్పి లోపలకు నెట్టింది. మూలనున్న కత్తిపీటను విసురుగా ముందర వేసుకుని రాధ గబగబా పెచ్చు తియ్యటం మొదలు పెట్టింది.

'వెధవది, ఛీ! కథ మధ్యలో వదిలేస్తే పట్టు పోతుంది. ఇంతకీ రైలు దూకబోతున్న కథానాయకుడు సొంతం దూకాడో లేదో? వంటరిగా దూకాడో లేక కథానాయికతో సహా వురికాడో? రైలు దూకటానికి సిద్ధంగా నిలబడ్డ కథానాయకుడు, 'ఏవమ్మాయి తొందరగా రా' అని పిల్చినట్లుగా అనిపించింది రాధకు.

"అయ్యో నీ యిల్లు బంగారం కాను! అదేం తరగటమే నా తల్లీ. కూరేమయినా నాలుగు ముక్కలవాలా? – అంత కండ తీసేస్తే"

బామ్మ మందలింపుతో రాధ నెమ్మదిగా జాగ్రత్తగా తరగటం మొదలు పెట్టింది.

మొహం ముడుచుకున్న రాధను చూసి, "పనిచేసిన ఆడది యెప్పుడూ చెడిపోదు – జ్ఞాపకముంచుకో. రేపత్తారింటికి వెళ్తే నువ్వే సుఖపడ్తావు. నువ్వు పనిచేయకపోతే నిన్నేమీ అనరు. మాకు మేకులు చెక్కుతారుగాని. 'తల్లిలేని పిల్ల! విచ్చలవిడిగా వదిలేసారు. ఓ పని చేతగాదు పాడూ చేతగాదు. మేం కోడల్ని తెచ్చుకోలేదు, మా యింటికి ఓ కొరివిని తెచ్చుకున్నాం' అంటారు. చక్కగా పనిచేసావనుకో 'మా కోడలు ఎంతమంచిదమ్మా! చక్కగా బంగారు పిచ్చుకల్లే పని చేస్తుంది. దానికి చేతగాని పనంటూ లేదు. వాళ్ళ బామ్మ పెంపకం యెంతమంచిది!'...."

చివరిమాటకి రాధ పక పకా నవ్వేసింది.

"అసలు రహస్యం అది" అంది.

ముడుచుకుపోయిన ముఖం వికసించటం చూసి, "ఆ! అదీ – చక్కగా అలా యెప్పుడూ నవ్వుతూ వుండాలి. పని చెప్పగానే మొహం గంటు పెట్టుకున్నట్లు కూర్చుంటే యెలా?"

బామ్మ మాటలతోపాటు రాధ కూర తరగటం గూడా పూర్తయింది. కథానాయకుడు యింక సహించనంటున్నాడు. రాధ గబ గబా సావిట్లోకి వచ్చింది.

"ఇదిగో పోతున్నావా? కాస్త ఆ కత్తిపీట తీసి ప్రక్కన పెట్టి, ఆ పెచ్చులు దొడ్లో పారేసిరా! మా తల్లివి కదూ! మా అమ్మవిగా"

బామ్మ మాట కాదనలేక రాధ వెనక్కు తిరిగింది.

"పనిచేస్తే ఒకరు వంకపెట్టనా మళ్ళా? ఆ! పోన్లే పోన్లే! అనునులే. మా బంగారు కొండల్లే పనిచేస్తావు నువ్వు. నీకు కృష్ణమూర్తి లాంటి మొగుడొస్తాడులే తప్పకుండా"

రాధ చేతులు తుడుచుకుని గబగబా వచ్చి డ్రాయరు ముందు కుర్చీలో కూలబడింది. పత్రికను విసురుగా పడెయ్యటం మూలాన పేజీలు కలసిపోయాయి. ఇంక తీరుబడిగా చదవ వచ్చనే ఉద్దేశంతో రాధ పేజీలు తిప్పసాగింది.

"రాధా! రాధా!"

పై నుంచి వాసు ఇల్లదిరిపోయేటట్లు గావుకేకలు పెట్టటం మొదలెట్టాడు.

రాధకు వళ్లు మండిపోయింది. ఇవతల

కథానాయకుడు, "ప్చ్! లాభం లేదమ్మాయి' అంటున్నాడు. అయినా తప్పలేదు. పత్రికను చేత్తో పుచ్చుకునే రాధ మెట్ల దగ్గరకు వెళ్ళింది.

అప్పటికే వాసు మెట్లపైకి వచ్చి నుంచున్నాడు.

"ఓ రాధమ్మ తల్లీ! ఏ మధురానగరిలో వున్నావు? అరగంట నుంచి ఆపకుండా పిలుస్తున్నాను. గొంతు పగిలిపోతోంది. అరవలేక ప్రాణం పోతోంది" – నిటారుగా నుంచుని రాధని బిగ్గరగా పిలవటం వల్ల తనకెన్ని నష్టాలు కలిగాయో చెప్పుకు పోతున్నాడు.

''అయిందా ఉపన్యాసం. ఇంకా ఉందా?"

"ఉపన్యాసం? ఆ మాట వాడవద్దని నీ కెన్నిసార్లు చెప్పాను? నేనేమయినా రాజకీయ వేత్తననుకున్నావా? వేళా పాళా లేకుండా, అడగా పెట్టకుండా ఉపన్యాసం ఇవ్వ టానికి? అసలయినా మనం ఉపన్యాసం ఇస్తామంటే... హు!"

"సర్లే! ఎందుకు పిల్చావో చెప్పకుండానే దండకం యెంత చదివావో!" – రాధ విసుక్కుంది.

"ఓ! సారీ సిస్టర్! నా పెన్నెక్కడా కన్పించటం లేదు" – వాసు ఒక్కొక్క మెట్టే దిగుతూ తడిలేని కళ్ళని చొక్కాతో తుడుచుకొన్నాడు.

రాధకు వళ్ళు మండింది.

"నీ పెన్ పోతే నన్ను పిలవటం దేనికి?" అంది.

"మరెవర్ని పిలవను?"

"ఎవర్నా? కావాలంటే బామ్మను పిలు"

"అమ్మో! బామ్మనే!" – వాసు దిగుతున్న వాడల్లా రెండు మెట్లు పైకెక్కి, "చంపేస్తుంది. అందులో వంటచేస్తోంది గాబోలు. ఆయుధ సమేతంగా వుండి వుంటుంది"

"సరే! ఇంకేం? అయితే వూరుకో! నోరు మూసుకుని బామ్మకు తెలియనియ్యకుండా బుద్ధిమంతుడిలాగ కాలేజికి దయచేయి"

వాసు మళ్ళా మెట్లు దిగటం మొదలెట్టాడు.

"చెల్లాయ్! చెల్లాయ్! కాస్త పెన్ను వెతికి పెట్టమ్మా! కాలేజీకి టైమైపోతుంది గూడాను. మా ఫిజిక్స్ లెక్చరర్, యమకింకరుడు. నన్ను తంతాడు గూడాను"

"తంతాడా? నీ అంత హీరోనే" – రాధ తన చక్రాల్లాంటి కళ్ళను తిప్పుతూ ఆశ్చర్యం అభినయించింది.

"నిజంగా తన్నడులే. తన్నినట్లుగా – అంతకంటే యెక్కువగానే ఖూనీ చేసినంత యిదిగా మాటలంటాడు"

"అయితే పడు" – రాధ వెనక్కు తిరిగి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



***(చిత్రకారుడు : దశిక రామలింగేశ్వరరావు : 1957)***

# పాత 'రచన'లు పొందే విధానం

చాలాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | | సంచికలు | వెల | | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 18. | జనవరి '03 - డిసెంబర్ '03 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 19. | జనవరి '04 - డిసెంబర్ '04 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 22. | జనవరి '07 - డిసెంబర్ '07 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

సంక్రాంతి సంచికలో ప్రారంభం!

# మహాద్భుత మందుల మాంత్రికుడు

## (డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జీవిత చరిత్ర)

## రచన : కవనశర్మ

# శతజయంతి సందర్భంగా....












23.3.1974 న శ్రీ వి.వి. గిరి నుండి 'పద్మభూషణ్' బిరుదు అందుకుంటున్న బి.యన్.